మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అక్టోబర్ 24 చిన్న కోడూరు:వర్షాకాలం గడిచిపోయింది నేటికి ఉచిత చేపపిల్లలు పంపిణీ చేయకపోతివి సీఎం రేవంత్ రెడ్డి!చేపపిల్లలకు కేటాయించిన రూ.116 కోట్లు ఏమయ్యాయి? సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన ముదిరాజ్ హక్కుల సాధన సమితిచేపపిల్లల పంపిణీకి బదులుగా మత్స్య సొసైటీల ఖాతాల్లో నగదు జమ చేయాలిగతంలో కేసీఆర్, హరీశ్ రావు హయాంలో వర్షాకాలం ప్రారంభంలోనే చేపపిల్లల పంపిణీ జరిగేది: జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి, ముదిరాజ్ సామాజిక వర్గానికి జీవనోపాధి కల్పించడానికి కీలకమైన ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రశ్నించారు. మత్స్య సొసైటీలకు ఉచిత చేపపిల్లల పంపిణీ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. చేపపిల్లల పంపిణీ కోసం కేటాయించినట్లు పేర్కొంటున్న రూ.116 కోట్ల నిధుల పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.శనివారం ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడికాయల వెంకటేశం, చిన్నకోడూర్ మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యతో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మత్స్య సొసైటీలకు సకాలంలో ఉచిత చేపపిల్లలు అందకపోవడం వల్ల మత్స్యకారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్య సంపదపై ఆధారపడి జీవించే కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గత ప్రభుత్వంలో ముందస్తు ప్రణాళికతో పంపిణీ జరిగేదిగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్ రావు చేపట్టిన ముందస్తు ప్రణాళికల వల్ల వర్షాకాలం ప్రారంభమైన మొదటి నెలలోనే ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టేవారని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గుర్తుచేశారు.చెరువులు, కుంటలు, చెక్‌డ్యాములో నీరు చేరిన సమయంలో చేపపిల్లలను వదలడం వల్ల అవి పెరిగి మత్స్య సంపద అభివృద్ధి చెందడానికి, మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెరగడానికి అవకాశం ఉండేదని పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియను ముందుగానే పూర్తి చేసి, వర్షాకాలానికి అనుగుణంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించేవారని తెలిపారు.అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపపిల్లల పంపిణీపై మత్స్య సొసైటీలకు స్పష్టమైన సమాచారం అందడం లేదని, పంపిణీ ఆలస్యమైతే చెరువుల్లో చేపల పెంపకానికి అనుకూలమైన సమయాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గతంలో అమలైన విధానాలను పరిశీలించి, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.రూ.116 కోట్ల కేటాయింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలిఉచిత చేపపిల్లల పంపిణీ కోసం రూ.116 కోట్లు కేటాయించినట్లు పేర్కొంటూ, ఆ నిధుల వినియోగం, విడుదల, పంపిణీ ప్రక్రియపై ప్రభుత్వం బహిరంగంగా వివరాలు వెల్లడించాలని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిజంగా ఈ పథకానికి ఎంత మొత్తాన్ని కేటాయించింది? ఇప్పటివరకు ఎంత నిధిని విడుదల చేసింది? టెండర్ల ప్రక్రియ ఏ దశలో ఉంది? రాష్ట్రంలోని ఎన్ని మత్స్య సొసైటీలకు చేపపిల్లలు పంపిణీ చేశారు? ఇంకా ఎన్ని సొసైటీలకు పంపిణీ చేయాల్సి ఉంది? అనే అంశాలపై అధికారిక ప్రకటన చేయాలని కోరారు.నిధుల కేటాయింపు మాత్రమే కాకుండా, అవి క్షేత్రస్థాయిలో మత్స్యకారులకు ఎలా ఉపయోగపడుతున్నాయన్నది కూడా ముఖ్యమని అన్నారు. మత్స్య సొసైటీల వారీగా నిధుల వివరాలను వెల్లడించి, పథకం అమలులో పారదర్శకతను పాటించాలని సూచించారు.మత్స్య సొసైటీల ఖాతాల్లో నగదు బదిలీ చేయాలిఉచిత చేపపిల్లల పంపిణీకి సంబంధించిన నిధులను అర్హత కలిగిన మత్స్య సొసైటీల వారీగా నేరుగా నగదు బదిలీ చేయాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి ప్రభుత్వాన్ని కోరింది.చెరువులు, కుంటలు, చెక్‌డ్యాముల వారీగా మత్స్య సొసైటీల వివరాలను సేకరించి, అర్హతలను నిర్ధారించి, పారదర్శకమైన విధానంలో నిధులను అందించాలని సూచించారు. నిధులు సకాలంలో అందితే సొసైటీలు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా చేపపిల్లల కొనుగోలు, చెరువుల్లో విడుదల వంటి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అయితే, నగదు బదిలీ విధానాన్ని అమలు చేసేటప్పుడు నిధుల దుర్వినియోగం జరగకుండా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, చేపపిల్లల నాణ్యత, పరిమాణం, చెరువుల సామర్థ్యం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.ముదిరాజుల ఉపాధికి భరోసా కల్పించాలిమత్స్యకార వృత్తిపై ఆధారపడే కుటుంబాలకు చేపపిల్లల పంపిణీ పథకం కేవలం ప్రభుత్వ సహాయ కార్యక్రమం మాత్రమే కాదని, వారి జీవనోపాధి, ఆర్థిక స్థిరత్వంతో ముడిపడిన అంశమని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు.చెరువుల్లో చేపల పెంపకం సక్రమంగా సాగితే మత్స్యకారులకు ఉపాధి లభించడంతోపాటు చేపల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పథకం అమలులో ఆలస్యం జరిగితే దాని ప్రభావం మత్స్యకార కుటుంబాల ఆదాయంపై పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం గుర్తుచేసుకోవాలని, మత్స్యకారుల సంక్షేమానికి సంబంధించిన పథకాలను మాటలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు.బీసీ-ఏ వర్గీకరణ, మత్స్యకార సంక్షేమంపై హామీలు నిలబెట్టుకోవాలిముదిరాజ్ సామాజిక వర్గానికి సంబంధించిన బీసీ-ఏ వర్గీకరణ అంశంతోపాటు, మత్స్యకారుల ఉపాధి, సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, వారి ప్రతినిధులతో సమావేశమై సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. చేపపిల్లల పంపిణీ, సబ్సిడీలు, మత్స్య సొసైటీలకు ఆర్థిక సహాయం వంటి అంశాల్లో అర్హులైన వారందరికీ న్యాయం జరగాలని అన్నారు.ప్రభుత్వానికి ముదిరాజ్ హక్కుల సాధన సమితి డిమాండ్లు1. ఉచిత చేపపిల్లల పథకానికి సంబంధించిన రూ.116 కోట్ల కేటాయింపు, విడుదల, వినియోగంపై అధికారిక వివరాలు ప్రకటించాలి. 2. రాష్ట్రవ్యాప్తంగా మత్స్య సొసైటీలకు చేపపిల్లల పంపిణీ స్థితిగతులను

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం ప్రారంభించిన

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి...



మన ప్రజా ప్రతినిది దినపత్రిక మిర్యాలగూడ అక్టోబర్ 24:పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రజల ప్రాణాల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకున్నారు రక్తదానం ఎంతో విలువైనదని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదాతలు చేస్తున్న సేవ అభినందనీయమని పేర్కొన్నారు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులను, స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసిన రక్తదాతలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మిర్యాలగూడ డివిజన్ పోలీస్ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు

వీరన్నపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలం,వీరన్నపేట గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలనర్సవ్వకి,ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి,సహకారంతో ముప్పై రెండు వేల ఐదు వందలు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శైలజా శివశంకర్,ఉప సర్పంచ్ కిరణ్ కుమార్,గ్రామశాఖ అధ్యక్షులు అరిగే కనకయ్య,వార్డు సభ్యులు,ఏలుసని యాదగిరి,రోమాల సురేష్,ఆలేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల పట్టణంలో తొమ్మిదో వార్డు కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,పిలుపు మేరకు చేర్యాల పట్టణంలో నూతన వార్డు కమిటీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా పట్టణాధ్యక్షుడు దాసరి శ్రీకాంత్,ఆధ్వర్యంలో శనివారం రోజున తొమ్మిదో వార్డులో కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షునిగా నర్ర మహేష్,ఉపాధ్యక్షులుగా బుడిగె కిషన్,నర్ర రమేష్,ప్రధాన కార్యదర్శులుగా ఉడుగుల లింగం,నర్ర కేశవులు,అల్లం రమేష్,బస్వరాజు క్రిష్ణలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు పూర్మ ఆగంరెడ్డి,ఆడెపు చంద్రయ్య,దాసరి కళావతి,పచ్చిమడ్ల వెంకటయ్య,ఎండీ.ఖాజా,ఉట్లపల్లి శ్రీనివాస్, ఐత శ్రీనివాస్,బందెల మహిపాల్ రెడ్డి,కాటం శ్రీనివాస్,చింతల మల్లేశం,నీలం సన్నీ,తుమ్మలపల్లి సంతోష్,మల్లిగారి నర్సింలు,పచ్చిమడ్ల సత్యనారాయణ,అంబాల రాములు,మామిడాల నాగరాజు,చెన్నిగారి బిక్షపతి,కొలిపాక వెంకటేష్,బుట్టి బిక్షపతి,గుడాల శ్రీనివాస్,మల్లిగారి సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి అఖిలపక్షం నుండి వైదొలగాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్: సిపిఐ(ఎం.ఎల్)చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి డిమాండ్.రాంకీ చెత్త డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల ప్రజల పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కు, ఆరోగ్య భద్రత కొరకు గత ఐదు నెలలుగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత(జేఏసి) పోరాటకమిటి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలలో బాగంగా ప్రజలలో పెరిగిన చైతన్యాన్ని చూసి మేడ్చల్ ఎం.పి. ఈటేల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి పోటీపడి ఆమరణ దీక్షలు, సన్నాహక సమావేశ ప్రకటనలు ఇవ్వడాన్ని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి స్వాగతించారు.మే-4, ఆ తర్వాత 24న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్షం, డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల భాదితులకు ఎలాంటి పరిష్కారం చూపని అఖిలపక్షంలో ఎమ్మెల్యే, ఎంపీ.లు ఉండనవసరం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష బాద్యతల నుండి వైదొలుగి పోతున్నట్లుగా ముందుగా ఈటెల రాజేంద్రప్రసాద్, మల్లారెడ్డి లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు మూడు రోజులలో వరుసగా వస్తున్న ప్రకటనల ద్వారా ప్రజలలో ఆశలు చిగురించాయని అన్నారు. స్వయంగా ఎంపినే డంపింగ్ యార్డు తొలగింపుకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏం చేయడానికైన సిద్దమని ప్రకటించిన నేపథ్యంలో డంపింగ్ యార్డుకు బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన కీలకమైన సెంట్రల్ పొల్యూషన్ బోర్డ్ అనుమతులను వెంటనే వెనుకకు తీసుకునేలా చేయాలని కోరారు. ప్రజల ప్రత్యక్ష బాగస్వామ్యం, ఉద్యమ బలోపేతానికి మరియు ప్రజలలో నెలకొన్న భయాలు, అపోహాలను తొలగించడానికి ఎమ్మెల్యే, ఎంపి లు నిజాయితీగా కలిసి పనిచేయాలని సూచించారు. లేనియెడల ఇది ప్రజల సమస్యపై ప్రేమ కాదు, రాజకీయ మైలేజీ కోసమే అనుకునే ప్రమాదం ఉందని స్పష్ట పరిచారు. భాదిత ప్రాంతాల ప్రజలు ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అలాగని ఏ నాయకుడికి అనుకూలం కాదనే విషయాన్ని ఎమ్మెల్యే, ఎం.పి. లు గ్రహించాలని కోరారు. ప్రస్తుతం రాజకీయాలకు అతీతంగా డంపింగ్ యార్డు ఎత్తివేత మాత్రమే ఇక్కడి ప్రాంత ప్రజల తక్షణ అవసరంగా భావించి, ముందుకు వస్తే, ఎవరు దీక్ష చేసినా ప్రజలు స్వాగతిస్తారని పేర్కొన్నారు. అలాగని విడివిడిగా చేసి ప్రజలను విడగొట్టొద్దని, ఎన్నో ఏళ్ళుగా అటు ధమ్మాయిగూడ జేఏసి, ఇటు జవహర్ నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ నుండి నేడు జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి(జేఏసి) వరకు పనిచేస్తున్న వివిధ రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలలను, పౌర-ప్రజాస్వామిక ఉద్యమ నేతలతో పాటు మీడియా మిత్రుల ఒకే బాగస్వామ్య ఐక్య నిర్మాణం కింద ఉద్యమ కార్యచరణ చేపట్టాలే ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎం.పి.ఈటేల సంయుక్తంగా కలిసి పనిచేయాలని అన్నారు.

వాసవి శివనగర్ కాలనీలో రోడ్ పనులు పరిశీలించిన బొంతు శ్రీదేవి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:గౌరవ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇటీవల కుషాయిగూడ డివిజన్ లో రూ. 3.13 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే.అందులో భాగంగా వాసవి శివనగర్ కాలనీలో 200 మీటర్ల రోడ్ పనులు శనివారం ప్రారంభం అయ్యాయి.కాలనీ వాసులతో, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బొంతు శ్రీదేవి యాదవ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న బొంతు శ్రీదేవి యాదవ్ గారికి, గౌరవ మంత్రి శ్రీధర్ బాబు గారికి వాసవి శివనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

వజ్రేష్ యాదవ్ కృషితో పలు అభివృద్ధి పనులకు రూ:35 కోట్ల మంజూరు చేసిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధరుబాబు...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని భూగర్భ డ్రైనేజ్ మరియు సిసి రోడ్ల నిర్మాణం పలు అభివృద్ధి పనులకు 35 కోట్లా రూపాయలతో ఐటీ శాఖ మంత్రి ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధరుబాబు ద్వారా మంజూరు చేపించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ధన్యవాదములు తెలిపిన జవహర్ మాజీ మేయర్ మరియు జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్త,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్వేల్ శంకర్,డిఎస్ఎస్ వెంకటేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుర్రంపోడు మండలంలో 'తెలంగాణ రైతు సంఘం' ప్రచార పత్రాల విడుదల

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు



గుర్రంపోడు:అక్టోబర్ 24, మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో గోడ పత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరగబోయే 36వ అఖిల భారత జాతీయ మహాసభల ప్రాధాన్యతను వివరిస్తూ, నవంబర్ 15న నల్లగొండ ఎన్జీ కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ నాయకులు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు మల్లం మహేష్ మాట్లాడుతూ, వీర తెలంగాణ సాయుధ పోరాట గడ్డ అయిన నల్గొండలో ఈ చారిత్రక మహాసభలు జరగడం గర్వకారణమన్నారు.దేశంలో పంటలకు గిట్టుబాటు ధరల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం తీసుకురావాలని, జిల్లాలో ఎస్.ఎల్.బి.సి సొరంగం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని, మూసీ ప్రాజెక్టును ఆధునీకరించాలని కోరారు. అలాగే ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులను విడుదల చేయాలని, రుణమాఫీ, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు కౌలు రైతులకు న్యాయం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ ప్రైవేటీకరణను, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ రైతులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దాదాపు 1500 మంది ప్రతినిధులు పాల్గొనే ఈ మహాసభలను జయప్రదం చేయడానికి విరాళాలు ఇచ్చి సహకరించాలని, నవంబర్ 15న నల్లగొండ ఎన్జీ కాలేజీలో జరిగే భారీ బహిరంగ సభలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సర్వయ్య, రైతు సంఘం నాయకులు రాములు, మల్లయ్య, రవి, స్థానిక రైతు సంఘం ప్రతినిధులు మరియు గ్రామీణ రైతులు తదితరులు పాల్గొన్నారు

గూడూరులో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం



దోమ,ప్రజా ప్రతినిధి, (అక్టోబర్ 24):దోమ మండల పరిధిలోని గూడూరు గ్రామంలో(శ్రీ వీరబద్ర స్వామి)శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు శివశ్రీ శివానంద గురుస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల కళ్యాణాన్ని నేత్రపర్వంగా జరిపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ నాయకులు డాక్టర్ వెన్నె ఈశ్వరప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈశ్వరప్ప మాట్లాడుతూ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఎంతో కమనీయంగా, కన్నుల పండుగగా సాగిందని, ఈ దివ్య కళ్యాణోత్సవంలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతంగా, అదృష్టంగా భావిస్తున్నానని,భక్తులందరికీ స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాదవరెడ్డి, నార్మక్ మదర్ డైరీ డైరెక్టర్ నరసింహారెడ్డి, స్థానిక సర్పంచ్ ఉషారాణి మధు, ఉప సర్పంచ్ బంటు బాల్ రాజ్, దేవాలయ కమిటీ దేవాలయ అధ్యక్షులు అగిరాల వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. కిష్టారెడ్డి, ఉప కార్యదర్శి ఎ. నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

డంపింగ్ యార్డ్ శాశ్వతంగా తరలింపు పై సన్నాహక సమావేశం

పాదయాత్ర చేయనున్న ఎంపీ ఈటల రాజేందర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :ప్రశ్నించే గొంతుక అని రేవంత్ రెడ్డికి ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తే.. దానిని మెట్టుగా వాడుకున్నారే తప్ప ఈ ప్రాంతం వైపు తొంగిచూడలేదు.ప్రపంచంలో మీథేన్ కాలుష్యం ఉత్పతి చేస్తున్న కేంద్రాల్లో 4వ స్థానంలో ఉంది జవహర్ నగర్ డంపింగ్ యార్డ్.ఈ చెత్త నిర్వహణ సరిగా చేయకుంటే ఆ ప్రాంతమే కాదు.. హైదరాబాద్ నగరానికి ముంపు పొంచి ఉంది.ఈ డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ ఈటల రాజేందర్ ఎంపీ పాదయాత్ర మొదలు పెడుతున్నారు.అందుకు 23.10.2026 సన్నాహక సమావేశం జరిగింది.25 న రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుంది.27 నుండి పాదయాత్ర మొదలవుతుంది.ఉపేక్షిస్తే బరిగీసి కోట్లాడతాం..ఈ సమస్య కొలిక్కి వచ్చే వరకు వదిలేది లేదంటున్న ఎంపీ ఈటల రాజేందర్.ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేఎల్పీ నాయకులు, నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈటల రాజేందర్ మాట్లాడుతూ :ఈ సమస్య పట్ల ప్రజలకు మీడియా, పత్రికలు మద్దతుగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్న.ఈ ప్రాంతంలో ఉన్న వారంతా కడు బీదరికంలో ఉన్న వారు.కీసర, ఘట్కేసర్, దమ్మాయి గూడలో ఇంకా వ్యవసాయం చేస్తున్నారు.రేవంత్ రెడ్డి మీరు ఇక్కడ ఎంపీగా ఉన్నారు.. కానీ అర్ధం మీరు చూపిస్తున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ బూటకం.ఈ లిచర్డ్ నీళ్ల వల్ల చెరువుల్లో చేపలు చచ్చిపోతున్నాయి.మహిళలకు గర్భ స్రావం జరుగుతుంది అని చెప్తుంటే దుఃఖం వస్తుంది.12 మిలియన్ టన్నుల మీథేన్ గ్యాస్ విడుదల అవుతుంది.12 లక్షల కార్లు విడుదల చేసే పొల్యూషన్ కంటే ఎక్కువ కాలుష్యం వస్తుంది.కార్బన్ డై ఆక్సైడ్ కంటే 80 రెట్లు ఎక్కువ కాలుష్య.దీనివల్ల హైదరాబాద్ నగర ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని రిపోర్ట్ వస్తున్నాయి.ఈ విషయం గురించి నేను పార్లమెంట్లో మాట్లాడిన. కేంద్ర మంత్రి కట్టర్ గారిని కలిస్తే రాష్ట్ర ప్రభుత్వం రిపోర్ట్ తో రండి అన్నారు.నా పుట్టుకనే పోరాటం కోసం.. రాజీపడేది లేదు.ప్రశ్నించే గొంతుక అని రేవంత్ రెడ్డికి ఓటు వేస్తే.. దానిని మెట్టుగా వాడుకున్నారే తప్ప ఈ ప్రాంతం వైపు తొంగి చూడలేదు.కేసీఆర్ కి ఓటు వేస్తారని బిఆర్ఎస్ భ్రమపడుతుంది.ప్రజల మధ్య ఉండి పోరాటం చేస్తున్న బీజేపీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు.హైడ్రా తీసుకువచ్చి రేవంత్ రెడ్డి పేదల గూడు లేకుండా చేశారు. ఇళ్ల సామాన్లు డోజర్లతో తొక్కించారు.బ్లాక్ మెయిలింగ్ చేసి డబ్బులు సంపాదించుకున్నారు.మేము చేసిన పోరాటం వల్లనే ఆ హైడ్రా ఆగడాలు ఆగాయి.ఇంకా ఆగాలి.మూసీలో కొబ్బరినీళ్ల లాంటి నీళ్లు పారిస్తే మాకేం అభ్యంతరం లేదు..అందుకోసం అటు ఇటు ఇళ్లను కూలగొట్టవద్దు అని అక్కడ పడుకొని ఇల్లు కూలగొట్టకుండా ఆపగలిగినం.22 ఏ తెచ్చి పాత అపార్టెంట్లు నిషేధిత జాబితాలో పెట్టినప్పుడు బీజేపీ అసెంబ్లీ బయట లోపలా పోరాటం చేసింది.జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల 30 కిలోమీటర్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.గర్భస్రావాలు, క్యాన్సర్లు , అక్యూట్ రెస్పిరేటరీ సిండ్రోమ్ వచ్చి చచ్చిపోతున్నారు. అయినా ఇక్కడ ఉన్న వారు పేదవారు కాబట్టి ఇక్కడే ఉంటున్నారు.ప్రభుత్వాలు పని చేయాల్సింది ఇలాంటి పెదవారికోసమే అని రేవంత్ రెడ్డి మర్చిపోవద్దు.రాంకీ అయోధ్య రెడ్డి ఇక్కడ వచ్చిన సిఎస్ఆర్ డబ్బు ఆంధ్రా ప్రాంతానికి ఖర్చు పెడుతున్నారు అంటే సిగ్గుతోతలదించుకోవాలి.ఈ డంప్ యార్డు కోసం భేషజాలు పక్కన పెట్టి సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన...ఇక్కడ దుఃఖం తెలిసిన వాడివి కాబట్టి నీదగ్గరికి వచ్చాం అని చెప్పిన..అయినా ఎలాంటి ప్రయోజనం లేదు.సియోల్ వెళ్లాల్సిన అవసరం లేదు.. ఐఏఎస్ నరహరి గారు దీనికి మంచి పరిష్కారం కనుగొన్నారు. వాటిని ఇక్కడ వాడండి.వైబ్రంట్ హైదరాబాద్ బ్రాండ్ ను పోగొట్టకండి.చెత్తకు శాశ్వత పరిష్కారం అందించండి.వాసన లేకుండా, లీచర్డ్ వాటర్ లేకుండా చేసే టెక్నాలజీ ఎక్కడ ఉన్నా తీసుకురండి. డబ్బుల కోసం ఆలోచన చేయకండి.మీకు చేతకాకపోతే చెప్పండి కేంద్ర ప్రభుత్వంతో చేయిస్తాము.మేము కేంద్ర మంత్రులను కలిసి 2 లక్షల ఇళ్లనుతీసుకువచ్చాం.ట్రాఫిక్ సమస్యలు తీర్చేందుకు ఫ్లై ఓవర్లు నిర్మాణం కోసం కేంద్రం డబ్బులు ఇస్తుంది.అయినా నేను ప్రజల

జయశంకర్ కాలనీలో వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని 21వ డివిజన్ చేన్నాపురం జయశంకర్ కాలనీలో ఇరుగదండ్ల విష్ణు ఆధ్వర్యంలో శుక్రవారం సప్తగిరి కంటి ఆసుపత్రి మొబైల్ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు.కంటి పరీక్షల కోసం ఆసుపత్రులకు వెళ్లలేక వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన విష్ణు, సప్తగిరి కంటి ఆసుపత్రి సహకారంతో మొబైల్ క్లినిక్‌ను కాలనీకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 10 నుంచి 15 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఇరుగదండ్ల విష్ణు మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు, ఆసుపత్రులకు వెళ్లలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సప్తగిరి కంటి ఆసుపత్రి ద్వారా అవసరమైన వారు తదుపరి పరీక్షలు, చికిత్స పొందేందుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమానికి జయశంకర్ కాలనీ అధ్యక్షుడు కృష్ణ, శ్రీనివాస్ ముకుందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జర్నలిస్టులు విజయకుమార్,రఘు, కావ్య, అంజయ్యతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారి వద్దకే వైద్య సేవలను తీసుకురావడం అభినందనీయమని కాలనీవాసులు పేర్కొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ లో వృధాగా వెళ్తున్న నీటిని, ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడిగడ్డ ప్రాజెక్టు నిర్వహణ, నీటి వనరుల వినియోగంపై సమీక్షఅవసరం.ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి.మేడిగడ్డ బ్యారేజీ వద్ద ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని, వృథాగా వెళ్తున్న నీటిని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారితో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కృష్ణారావు,మర్రి రాజశేఖర్ రెడ్డి,వివేకానంద గౌడ్, మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి ,తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను, నీటి ప్రవాహాన్ని, వృథాగా వెళ్తున్న నీటిని వారు నిశితంగా పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజాధనంతో నిర్మించిన భారీ సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి, వాటి నిర్వహణ, నీటి వనరుల వినియోగం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ఈ పర్యటనలో ప్రధాన అంశంగా నిలిచింది.ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టుల పరిరక్షణ అత్యంత ముఖ్యం.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం, సాగునీటి అవసరాలు, తాగునీటి సరఫరా,రైతుల జీవనోపాధి వంటి అంశాలకు సాగునీటి ప్రాజెక్టులు ఎంతో కీలకమైనవి. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులు ఆశించిన ప్రయోజనాలను అందించాలంటే వాటి నిర్మాణ నాణ్యత, నిర్వహణ, భద్రత, నీటి నిల్వ సామర్థ్యం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం.మేడిగడ్డ బ్యారేజీ ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన ప్రజాప్రతినిధులు, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నీరు వృథాగా వెళ్లకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా వినియోగించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఈ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.రైతుల ప్రయోజనాలే సాగునీటి ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం.సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అవసరమైన సమయంలో నీరు అందడం, వ్యవసాయ ఉత్పత్తి పెరగడం,గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం ఎంతో ముఖ్యమైన అంశాలు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుల నిర్వహణలో తలెత్తే సమస్యలను గుర్తించడం, సాంకేతిక నిపుణుల ద్వారా వాటి స్థితిగతులను అంచనా వేయించడం, అవసరమైన చర్యలు చేపట్టడం ప్రభుత్వాల బాధ్యతగా నిలుస్తుంది.మేడిగడ్డ బ్యారేజీ వద్ద వృథాగా వెళ్తున్న నీటిని, ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించడం ద్వారా నీటి వనరుల పరిరక్షణ, సమర్థ వినియోగం, సాగునీటి ప్రయోజనాలపై మరోసారి దృష్టి కేంద్రీకృతమైంది. ప్రాజెక్టు పరిస్థితిపై సమగ్ర సాంకేతిక పరిశీలన జరిపి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తగిన చర్యలు చేపట్టడం అవసరమనే అంశం ప్రాధాన్యతను సంతరించుకుంది.ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు నిరంతర పర్యవేక్షణ అవసరం.. ప్రజాధనంతో నిర్మించిన భారీ ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా, వాటి భద్రత, నిర్వహణ, నీటి వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.ముఖ్యంగా సాగునీటి వనరులు రైతులకు ఉపయోగపడేలా ప్రణాళికాబద్ధంగా వినియోగించడంతో పాటు, ప్రాజెక్టుల పరిస్థితిపై పారదర్శకంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం కూడా కీలకం

శ్రీకృష్ణ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక.యాదవ సామాజిక వర్గసంస్కృతి,సంప్రదాయాలు, వీరత్వం, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే శ్రీకృష్ణ సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండుగగా గుర్తింపు కల్పించిన ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారికి ఉత్సవ కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్ బండ్ సమీపంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నవంబర్ 4న నిర్వహించనున్న శ్రీకృష్ణ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,తెలంగాణ యాదవ్ సంగం చైర్మెన్ రఘునాథ్ యాదవ్, వైస్ చైర్మెన్ భాస్కర్ యాదవ్, యాదవ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పీరజాదిగూడలో బస్ టెర్మినల్ పాయింట్‌కు శంకుస్థాపన పాల్గొన్న

మంత్రి పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీరజాదిగూడ డివిజన్‌లో ఉప్పల్ డిపో జోనల్ వర్క్‌షాప్ వద్ద ఏర్పాటు చేయనున్న బస్ టెర్మినల్ పాయింట్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, హాజరయ్యారు. ఈ బస్ టెర్మినల్ పాయింట్ ఏర్పాటుతో పరిసర ప్రాంతాల్లో ప్రజా రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ఈ కార్యక్రమం స్థానిక ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి,ఉప్పల్ డిపో వర్క్ షాప్ గౌరవ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యాక్షతం వేముల మహేష్ గౌడ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్,పీరజాదిగూడ,మేడిపల్లి బోడుప్పల్,చెంగచెర్ల డివిజన్ల అధ్యక్షులు,బండి శ్రీ రాములు గౌడ్,తుంగతుర్తి రవి,బొమ్మకు కళ్యాణ్,పోగుల దిలీప్ రెడ్డి, కొత్త కిషోర్ గౌడ్,డీసీసీ సభ్యులు మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,ఆర్టీసీ అధికారులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కోటీశ్వరుడినంటూ నమ్మించి.. 20 మంది మహిళా కానిస్టేబుళ్లకు టోకరా

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (మనప్రజాప్రతినిధి): కోటీశ్వరుడినని, పెద్ద వ్యాపారాలు నిర్వహిస్తున్నానని నమ్మించి మహిళా కానిస్టేబుళ్లను మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన విక్రాంత్ తోమర్ అనే వ్యక్తి ఢిల్లీలోని పోలీసు విభాగంలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుళ్లను లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. కరోల్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్‌కు పరిచయమై, తాను వ్యాపారవేత్తనని, ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించినట్లు సమాచారం. ఈ పరిచయాన్ని ఆసరాగా చేసుకుని ఆమె నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మొదట ఒక వ్యక్తిగత మోసంగా కనిపించిన ఈ ఘటన, దర్యాప్తు ముందుకు సాగేకొద్దీ మరికొందరు మహిళలు కూడా బాధితులుగా ఉన్నారనే అనుమానాలకు దారితీసింది.బెట్టింగ్ వేదికల్లో పెట్టుబడులు పెడితే భారీ లాభాలు వస్తాయని విక్రాంత్ తోమర్ తనను నమ్మించినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. అతడి మాటలు నమ్మిన ఆమె తన వద్ద ఉన్న రూ.12 లక్షలతోపాటు మరో రూ.12 లక్షలను రుణంగా తీసుకుని మొత్తం రూ.24 లక్షలు ఇచ్చినట్లు వెల్లడైంది. పెట్టుబడుల ద్వారా లాభాలు వస్తాయని ఆశించిన ఆమెకు చివరకు అతడు చెప్పిన వ్యాపార వివరాలపై అనుమానాలు కలిగాయి. తాను నమ్మిన వ్యక్తి నిజమైన వ్యాపారవేత్త కాదని తెలుసుకున్న తర్వాత పోలీసులను ఆశ్రయించింది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

మద్దికుంటలో ఘనంగా దేవి నవరాత్రుల నిమజ్జనోత్సవం



సదాశివాపేట రిపోర్ట్ అక్టోబర్ 24(మన ప్రజా ప్రతి నిధి):మద్దికుంట గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవి సింగ్ పాల్గొన్నారు.లక్కీ డ్రాలో విజేతలకు సైకిల్ బహూకరణ దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గామాత సన్నిధిలో భక్తుల కోసం గ్రామస్తులు ఏర్పాటు చేసిన లక్కీ డ్రాను పులిమామిడి రాజు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ లక్కీ డ్రాలో విజేతలుగా నిలిచిన మన్నె పద్మకృష్ణ దంపతులకు ఆయన సైకిల్‌ను బహూకరించారు. భక్తుల కోసం చక్కటి ఏర్పాట్లు చేసి, ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన మద్దికుంట గ్రామస్తులను పులిమామిడి రాజు అభినందించారు.ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ ఒకే చోట చేరి ఐకమత్యంతో పండుగను జరుపుకోవడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఇలాంటి పండుగలు గ్రామ ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంగా ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. దేవి నవరాత్రుల సందర్భంగా భక్తుల కోసం చక్కటి ఏర్పాట్లు చేసిన గ్రామస్తుల కృషి అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు ఐకమత్యంతో నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట గ్రామ సర్పంచ్ దేవి సింగ్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ మమత, మాజీ ఉపసర్పంచ్ సుభాన్, జుట్టు హరిచందర్ రెడ్డి, కోలుకుందె వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాందాపురం విట్టల్, జగన్నాథ్ రెడ్డి, చెప్పు వెంకట్, బెలూరు వెంకట్ రెడ్డి, భవానీ మాత అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దుర్గామాత నామస్మరణలు, భక్తుల సందడి మధ్య నిమజ్జనోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.